


కరపత్రం
SINCE 2014

మంగళవారం ఆగస్ట్ 19 2025 | సంపుటి :0 | సంచిక :304 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

- బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం



బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సంస్కరణలు.. దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి: భట్టి విక్రమార్క



హైదరాబాద్: తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా కులగణన చేపట్టామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేశామని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు దేశంలోనూ అమలుకు దారి తీశాయని వివరించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రతి గ్రామం, ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తోందని వివరించారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతం సామాజిక న్యాయమని తెలిపారు.

## భారీవర్షాలు బీభత్సం సృష్టించే అవకాశం.. అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క



హైదరాబాద్: భారీ వర్షసూచనతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు. నేడు ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీవర్ష సూచన ఉందని చెప్పారు. మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయిలో భారీవర్షాలు కురుస్తున్నాయన్నారు.. సహాయక చర్యల కోసం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించే అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత




రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

2లో..

# భారీ వర్షాలతో

## పొంగిపొర్లుతున్నవాగులు,వంకలు



»నిండుకుండలా శ్రీరామ్‌సాగర్ జలాశయం ..గేట్లు ఎత్తివేత
»మహారాష్ట్రలో జగిత్యాల వాసుల గల్లంతు
»ములుగు ఏజెన్సీలో భారీ వర్షాలు..నిండిన లక్నవరం చెరువు
»అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క హెచ్చరిక
»వనదుర్గామాత ఆలయం చుట్టూ మంజీరా ప్రవాహం

మిగతాది 2లో

## కేటీఆర్ బంధువుకు బీసీసీఐ టికెట్ల కాంట్రాక్ట్ ఇచ్చారు: టీసీఏ కార్యదర్శి గురువారెడ్డి



2లో

## ఓఎంసీ కేసు.. సబితా ఇంద్రారెడ్డి, కృపానందానికి హైకోర్టు నోటీసులు



2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం ఆగస్ట్ 19 2025

## కాలువ పొంగిపొర్లడంతో లింగాపూర్ రాకపోకలు బంద్



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ మండల్,ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. రాత్రి కురిసిన భారీ వర్షాలకు లింగాపూర్ గ్రామ కాలువ పొంగిపొర్లడంతో, గ్రామానికి వెళ్లే రహదారిపై నీరు చేరింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లింగాపూర్ వెళ్లాలంటే నూతనకల్ మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. డబిల్ పూర్ తో పాటు పలు గ్రామాలకు వెళ్లేవారు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

## గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ఒడిషా నుండి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న ముఠా గుట్టును ఘట్ కేసర్ ఎక్సైజ్ అధికారులు రట్టు చేశారు. సోమవారం చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో బైక్‌పై వస్తున్న కిషోర్ మల్లిక్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద 4900 గ్రాముల గంజాయి లభ్యమైంది. కిషోర్ ఒడిషా నుండి గంజాయి తెచ్చి అబ్దుల్ ముజీబ్ అనే వ్యక్తికి సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే, అబ్దుల్ ముజీబ్ పరారీలో ఉన్నట్లు ఘట్ కేసర్ ఎక్సైజ్ సీఐ జూపల్లి రవి తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### - మేడ్చల్ కలెక్టర్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని, ప్రజలు సమర్పించిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 65 అర్జీలు అందాయి. ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, విద్య, పౌరసరఫరాల శాఖలకు సంబంధించినవి ఈ అర్జీలలో ఉన్నాయి.



## మేడ్చల్ జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగులు

### - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా షామీర్పేట్ మండలంలో రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా లక్ష్మాపూర్ చెరువు అలుగు పారడంతో పాటు ఉద్దమర్రి వాగు కూడా పొంగిపొర్లుతోంది. ఈ నేపథ్యంలో, బ్రిడ్జిపై నుంచి భారీ వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## భరోసా ఆధ్వర్యంలో అన్నదానంలో పాల్గొన్న చత్తీస్గఢ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు గుజ్జ వెంకటేశ్వర్లు.

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చత్తీస్గడ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నిరుపేదలకు భోజనం పెట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఇలా నిరుపేదలకు సేవ చేయడం చాలా ఆనందంగా ఉందని పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని సంస్థ సభ్యులను అభినందించారు.అనంతరం భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరోసా అద్యక్షులు అకెనపల్లి నాగరాజు, దొంతుల రామకృష్ణ, తాటిపల్లి సతీష్ బాబు, మల్యాల వేణుగోపాల్, తొర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## గౌడవల్లి కాలువ పొంగిపొర్లుతోంది

### - రాకపోకలు నిలిపివేత



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గౌడవల్లి నుండి వచ్చే కాలువ పొంగిపొర్లుతోంది. ఈ కాలువ మేడ్చల్ పెద్ద చెరువులో కలుస్తుంది. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మేడ్చల్ నుండి గౌడవల్లికి వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో, ప్రజలు కాలువ వద్దకు చేరుకుని నీటి ప్రవాహాన్ని చూస్తున్నారు. మత్స్యకారులు చేపలు పడుతున్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఇబ్రాహీంపట్నం ఎస్ఐ అనిల్



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం మండల అధికారులు సూచించారు. ముందస్తు చర్యల్లో భాగంగా, మండల స్థాయి అధికారులు మరియు ఎస్ఐ అనిల్, ఏర్దండి, కోమటి కొండాపూర్ గ్రామాల్లోని గోదావరి పరిసర ప్రాంతాలను పర్యటించి తగు చర్యలు తీసుకున్నారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మనోజ్, సరిత కూడా పాల్గొన్నారు.

## కోరుట్లలో కూలిన రెండు భవనాలు

### - తప్పిన ప్రాణాపాయం

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల**





జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో భారీ వర్షాల కారణంగా రెండు భవనాలు కూలిపోయాయి. ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉండటంతో ప్రాణాపాయం తప్పింది. ఎండి అమిరుద్దీన్, ఎండి లతీఫ్ ల ఇళ్లు వర్షాల ధాటికి కూలిపోయాయి. ఈ సంఘటన జరిగినప్పుడు కుటుంబ సభ్యులు, పిల్లలు ఇంట్లోనే ఉన్నారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కూలిన ఇళ్లను పరిశీలించి, బాధితులకు ఆర్థిక సహాయం అందించారు.బెండపల్లిలో ఇళ్లు కూలిపోయిన రెండు కుటుంబాలను కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం పరామర్శించారు. తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వపరంగా 1,20,000 రూపాయల నష్టపరిహారం అందించేందుకు అధికారులతో మాట్లాడానని ఆయన తెలిపారు.

## మెట్ పల్లి గాజులపేట్ ప్రాథమిక పాఠశాలలో TLM మేళా

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్ పల్లి గాజులపేట్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం TLM మేళా జరిగింది. మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు, గణితం, ఆంగ్లం, ఈవిఎస్ బోధనాభ్యసన సామగ్రిని ప్రదర్శించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా సామగ్రిని తయారు చేసిన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి ఎం. చంద్రశేఖర్ అభినందించారు. లో కాస్ట్, నో కాస్ట్ మెటీరియల్ తో తయారు చేసిన 10 ఉత్తమ TLMలను జిల్లా స్థాయి మేళాకు ఎంపిక చేశారు.



## విజ్ఞాన విహారయాత్రకు ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, సోమవారం మహారాష్ట్రలోని లాతూర్ మార్కెట్ యార్డ్‌ను సందర్శించింది. రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సోయాబీన్, కందుల కొనుగోలు వంటి అంశాలను తెలుసుకున్నారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ విజ్ఞాన యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా లాతూర్ మార్కెట్ సీఈవో పలు సూచనలు చేశారు. ఈ యాత్రలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈరోజు జరిగే ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే తీసుకోవడం జరుగుతుంది. కలెక్టర్ రాహుల్ రాజ్.



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
వర్షాలు వరదల వల్ల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో విధుల్లో నిమగ్నమై ఉన్నారు జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భారీ వర్షాలు వరదలు కారణంగా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో విధుల్లో కొనసాగడం వల్ల ఈరోజు జరిగే ప్రజావాణి హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రజల సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.

## వర్షాకాలం సీజన్ వాదుల గురించి అప్రమత్తంగా ఉండాలి సూపర్వైజర్ జయప్రద మెడికల్ ఆఫీసర్ రాకేష్





**కరపత్రం ప్రతినిధి ఆగస్టు 18**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 18/08/2025 రోజున శాంతినగర్ అంగన్వాడి కేంద్రాన్ని జయప్రద సూపర్వైజర్, మెడికల్ ఆఫీసర్ రాకేష్ లు వర్షాకాలం లో సీజన్ వ్యాధులు ప్రబలకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాలన్నీ ఈగలు, దోమలు, వాలకుండా ఎప్పటికప్పుడు ఫినాయిల్, డెటాల్, బ్లీచింగ్ పౌడర్ , చల్లి,కడిగి శుభ్రంగా పెట్టుకొని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వేడివేడి భోజనం తినాలని, వడకట్టి వేడి చేసిన నీటిని తాగాలని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వాంతులు విరోచనాలు కాకుండా జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించి, పిల్లలకు, తల్లులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత, ఏఎన్ఎం, ఆశ వర్కర్ హాజరైనారు.

## సర్దార్ పాపన్న జయంతి వేడుకలు



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
కరీంనగర్ 18వ డివిజన్ రేకుర్తి చౌరస్తాలో బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించుకుని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 1650 సం"లో జన్మించారని గౌడ వృత్తిని కొనసాగించానని పాపన్న భూస్వాములు పెట్టుబడుదారులను మొగుళాలయిలను ఎదిరించి పోరాటం చేశారని ,12 మంది సైన్యంతో ప్రారంభించి 12 వేయిల సైన్యాన్ని సమకూర్చుకున్నారని గోల్కొండ కోట పరిపాలించిన మహావీరుడని అన్నారు .ఢిల్లీ కోటను గడగడలాడించిన వీరుడని అన్నారు. భూస్వామ్లను వ్యతిరేకించిన పోరాట యోధుడని అన్నారు. పాపన్న పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని బిజెపి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల నెరవేర్చే విధంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్, బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్, దుర్గం మోహన్, అన్నాజీ వినీత్, విద్యాసాగర్, గొల్లె రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## నేతాజీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 18**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సుభాష్ నగర్ లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మహాత్మా గాంధీని వ్యతిరేకించి భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారని, అనేకసార్లు బ్రిటిష్ ప్రభుత్వం సుభాష్ చంద్రబోస్ ను జైల్లో బంధించిందని, సత్యాగ్రహాలతో భారతదేశానికి స్వాతంత్రం రాదని, భారతదేశం నుండి బ్రిటిష్ సైన్యాన్ని తరిమికొట్టాలని జర్మన్ దేశానికివెళ్లి ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి జై హింద్ నినాదంతో స్వాతంత్ర పోరాటం చేశారని, వారు ఆగస్టు 18 ,1945 లో విమాన ప్రమాదంలో మృతి చెందినారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, ఈరెడ్డి తిరుమల్ రెడ్డి,పైడి ప్రసాద్, జాడిఅశోక్, నాంపల్లి శంకర్, దుర్గం మోహన్, రాస మల్ల వినయ్, మేదరిప్రణయ్, గొట్టే వినయ్ ,పల్లేటి గౌతం పాల్గొన్నారు

